APTEL/25/A2844

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 30 క్రిష్ణా, శుక్రవారం 24- 10 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జిలు
- నియోజక వర్గ ఇన్‌చార్జిలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349








**కృష్ణాజిల్లా గుడివాడ::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** అమరావతి నిర్మాణానికి 116 రూపాయలు సిఆర్డిఏ అకౌంట్ కి చెల్లించిన గుడివాడ ఆర్కే జూనియర్ కాలేజ్ యాజమాన్యం,విద్యార్థులు అర్.కే.కాలేజీ యాజమాన్యము మరియు సిబ్బంది మీడియా ద్వారా మాట్లాడుతూ, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పిలుపుమేరకు గుడివాడ ఆర్కే జూనియర్ కళాశాల యాజమాన్యం , విద్యార్థులు మరియు సిబ్బంది తమవంతుగా సీ.అర్.డీ.ఏ. ఖాతాకి అమరావతికి జీవం పోద్దాం 116 రూపాయలు సాయం చేద్దాం అనే నినాదంతో అమరావతి నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు 116 రూపాయలు

సి.ఆర్డి.ఏ అకౌంట్ కి చెల్లించామని అమరావతి నిర్మాణం లో భాగస్వాములను చేసినందుకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లకు ధన్యవాదాలు తెలియచేసారు, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ తండ్రి డాక్టర్ మనోజ్ మీడియాతో మాట్లాడుతూ , మన కలల రాజధానిని త్వరితగతిన నిర్మించుకుందామని, మన రాష్ట్ర రాజధానిని మనమే నిర్మించుకుంటే మన కండ్ల ఎదుటే మన పిల్లలు ఉంటారని , ఎక్కడో సుదూర ప్రదేశాలకి జీవానోపాధికి వెళ్ళనక్కర్లేదని , అమరావతి రాజధాని నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఏ విధంగా కష్టపడుతున్నారో , మన వంతుగా చంద్రన్నకి మద్దత్తు గా నిలిచి ఒక్కొక్కరు 116 రూపాయలు చొప్పున విరాళం చెల్లించి, మన స్నేహితులనికూడా అమరావతి అభివృద్ధికి భాగస్వామ్యం అయ్యేలా వివరించి

ఈ చిన్న విరాళాన్ని సిఆర్డిఏ అకౌంట్ కి పంపించటానికి కృషి చెయ్యాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ బాబు , డైరెక్టర్ అనూష , ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామీ దేవస్థానంలో నాగుల చవితి పూజా ఏర్పాట్లు

**కృష్ణాజిల్లా మోపిదేవి:::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** మొపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామీ దేవస్థానంలో నాగుల చవితి పూజా ఏర్పాట్లు "కార్తీక మాసం లో విశేష పూజలు నిర్వహిస్తున్నామన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి" కృష్ణాజిల్లా మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామీ దేవస్థానంలో ఈనెల 22102025 నుండి 20112025 కార్తీక మాసం సందర్భముగా నిత్య గోత్ర నామాలతోనూ,ప్రత్యేక అభిషేకాలుతొనూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆలయ సిబ్బంది, పోలీస్ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల అధికారులు సమిష్టిగా స్వామివారిని దర్శించే భక్తులకు, పూజలు చేసుకునే భక్తులకు, అసౌకర్యాలకు గురికాకుండా తగిన ఏర్పాట్లు చేసామని,25వతేదితెల్లవారు జామున నుండి నాగుల చవితి పూజా కార్యక్రమాన్ని ఏం.ఎల్.ఏ.మండలి బుద్ధ ప్రసాద్ దంపతులుచే తొలి పూజాకార్యక్రం స్వామివారి పుట్టలో పాలు పోసి, స్వామివారికి విశేష అభిషేకం, అనంతరం భక్తులందరికి స్వామీ వారి పూజాకార్యక్రమాలు లో పాల్గొని, స్వామివారిని క్యూ లైన్ ద్వారా దర్శించుకొనేందుకు ఏర్పాట్లు చేశామని, నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక దర్శన లేదని,సర్వదర్శనం ద్వారా భక్తులందరు దర్శించుకొనే విలుకల్పిస్తున్నామని, ది: 18112025న స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం మధ్యాహ్నం వీభూది తో స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్నామని, నాగుల చవితికి రాష్ట్రం నలుమూలలనుండి 50వేల మంది భక్తులు దర్శిస్తారన్నారు ఈ కార్తీక మాసం సందర్భముగా విశేషముగా పూజలు,మొక్కుబడులు భక్తులు చెల్లిస్తున్నారని, మోపిదేవి లో అంతరాలయం లోని స్వామివారు పుట్ట పై



శివలింగాకారలో కొలువుతీరి వున్నారన్నారు సంవత్సరానికి "2" సార్లు అంతరాలయంలోని పుట్టలోనుండి స్వామివారు బయటకువచ్చి భక్తులకి దర్శనం నేటికీ ఇస్తూన్నారని,స్వామీ వారి లీలలు,మహత్యంతొ భక్తులు కోరుకున్న కోర్కెలు తీరుస్తూ,భక్తుల పాలిట కొంగుబంగారమై స్వామివారు భక్తులచేత పూజలందుకొంటున్నారని, అందరిపై ఆస్వామివారి అనుగ్రహ కృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటూ ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వాదాలందించారు కార్తీకమాసంలొ జరుపుతున్న పూజా కార్యక్రమాల వివరాలను ప్రింట్ మరియు ఎలక్ట్రానికి మీడియా ద్వారా ప్రసారం చేయాలని ప్రెస్ మీట్ ద్వారా తెలియచేయలని కోరారు

## ఉత్సాహంగా జిల్లా యువజనోత్సవాలు..!





**ఏపీ,విజయవాడ,అక్టోబర్ 23(బ్యూరో చీఫ్ సల్మాన్):** ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి అద్భుత ప్రదర్శనలు, ఆకట్టుకునే నృత్యాలు, యువత కేరింతలు అందరికి ఆకర్షణగా నిలిచింది. యువజన సర్వీసుల శాఖ, స్టెప్, క్రిషి ఆధ్వర్యంలో విజయవాడ కేబీఎన్ కళాశాలలో గురువారం జరిగిన ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలకు విజయవాడ ఆర్డిఓ కె. చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ యువత తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి యువజనోత్సవాలు మంచి వేదికన్నారు. జిల్లా యువత రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో బహుమతులు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.ఎన్టీఆర్ జిల్లా యువజన సంక్షేమాధికారి %ఉ% ముఖ్య కార్యనిర్వహణాధికారి యు. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన వారికి, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి ఏటా జనవరి నెలలో న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి యువజనోత్సవాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు.

జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన వివిధ కళాశాలల విద్యార్థులు బృందగానం, నృత్యం, చిత్రలేఖనం వంటి అంశాలలో పోటీపడ్డారు. అద్భుత ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. అబ్బురపరిచే ప్రదర్శనలను చూసి యువత కేరింతలు కొట్టారు.జానపద గీతాల విభాగంలో ఎం. సింధు రాజేశ్వరి బృందం మొదటి స్థానంలో నిలవగా, టి.కిరణ్ బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. జానపద నృత్యం విభాగంలో విఘ్నేష్ కార్తికేయ బృందం మొదటి బహుమతిని, కౌశిక్ బృందం రెండో బహుమతిని దక్కించుకున్నాయి. సైన్స్ మేళాలో కే అఖిల బృందం తొలి స్థానంలో, సిహెచ్. హాసిని బృందం ద్వితీయ స్థానంలో నిలిచాయి. స్టోరీ రైటింగ్ లో కే. బాల మణి ప్రసాద్ ప్రథమ బహుమతిని, కె.ప్రదీప్ కుమార్ ద్వితీయ బహుమతిని పొందారు. పోయెట్రీలో ఎం. శ్రీలేఖ, వి. వర్షిణి మొదటి,రెండు స్థానాలు పొందగా, చిత్రలేఖనంలో డి. సుదీక్ష, ఎం. వైష్ణవి, డిక్లమేషన్లో కే.శ్రావణి, ఎస్కే. నదియా ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. విజేతలకు విజయవాడ ఆర్డిఓ కే.చైతన్య, మై భారత్, యూత్ ఆఫీసర్ సుంకర రాము మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్, స్టెప్ క్రిషి మేనేజర్ డి.సుబ్బారావు, యువజన సర్వీసుల శాఖ ఫీల్డ్ ఆఫీసర్ అభిజ్ఞాన్, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉయ్యూరులో 8 సంవత్సరాల బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



**ఉయ్యూరు,( క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 23** తన పిల్లలతో రోజు ఆడుకుంటూ ఉండే ఎనిమిది సంవత్సరాల మేనకోడలు అయ్యే చిన్నారిని చాకుతో బెదిరించి పలుమార్లు అత్యాచారం చేసిన ఉయ్యూరు కు చెందిన షేక్ చాన్ భాషాను(30) దర్యాప్తు అధికారి అయిన గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాసరావు అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసకు మావయ్య అయ్యే నిందితుడు చాన్ భాషా తన పిల్లలతో ఆడుకుంటున్న బాధిత చిన్నారిని చాక్లెట్ల ఆశ చూపి తన గదిలోకి తీసుకెళ్లి అమానుషంగా అత్యాచారం చేసి ఎవరికైనా చెప్తే చంపేస్తానని చాకుతో బెదిరించేవాడని, అలా వినాయక చవితి దగ్గర నుండి దీపావళి రోజు వరకు పలుమార్లు బాలికను లైంగికంగా వేధించాడని

ది 21.10.2025న విషయం బయటకు పొక్కడంతో స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, కృష్ణాజిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు విచారణ నిర్వహించి ఈరోజు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది.

ఈ కేసులో కృష్ణా జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి విలువైన ఆధారాలు, సాక్ష్యాలు సేకరించడం జరిగిందని, తదుపరి త్వరితగతిన ట్రయల్ జరిపించేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని దర్యాప్తు అధికారి గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు తెలియజేశారు.

## అవినీతి ఆటంబాంబ్

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :** గవర్నరుపేట సర్కిల్‌లోని సబార్డినేట్ కొండపల్లి శ్రీనివాసరావు ట్రాన్స్‌పోర్టు వ్యాపారి నుంచి డబ్బు వసూలు చేసి ఏసీబీకి చిక్కి కొద్దిరోజులు కూడా గడవకుండానే అధికారులు, సిబ్బంది ఎలాంటి జంకుబెంకు లేకుండా వసూళ్లకు ద్వారాలను తెరిచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని అమలు చేయడం ప్రారంభించాక వాణిజ్య పన్నుల శాఖలో అధికారులు, సిబ్బంది ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. ఈ విషయాన్ని వ్యాపారులు, హెూల్‌సేల్ డీలర్లే బహిరంగంగా చెబుతున్నారు. వాణిజ్యపన్నుల శాఖ మూడో డివిజన్‌లో ఇద్దరు అధికారులు, ఇద్దరు సిబ్బంది కలిసి దీపావళి టపాసులు విక్రయించే హెూల్‌సేల్ డీలర్ల నుంచి ఏకంగా రూ.25 లక్షలు వసూలు చేశారు. ఈ విషయం ఆ శాఖలో చర్చకు దారితీసింది. రూ.కోట్ల సరుకును దాచేసి..

వాణిజ్యపన్నుల శాఖ మూడో డివిజన్‌లో మొత్తం ఐదు సర్కిళ్లు ఉన్నాయి. ఈ కార్యాలయం అయోధ్యనగర్‌లోని లోటస్‌లో ఉంది. గుడివాడ, మచిలీపట్నం, పెనమలూరు, రామవరప్పాడు, పటమట సర్కిళ్లు ఈ మూడో డివిజన్‌లో పరిధిలో ఉంటాయి. ఇందులో గుడివాడ సర్కిల్ ఈ డివిజన్‌కు గుండెకాయ వంటిది. హెూల్‌సేల్ వ్యాపారులు, డీలర్లు ఎక్కువగా ఉండేది ఈ సర్కిల్‌లోనే. తర్వాత పెనమలూరు సర్కిల్‌లోని గన్నవరంలో ఈ డీలర్లు ఉంటారు. మచిలీపట్నం సర్కిల్‌లో మినీ హెూల్‌సేల్ డీలర్లు ఉంటారు. దీపావళికి శివకాశి, తమిళనాడు నుంచి దీపావళి సరుకును ఈ డీలర్లు రప్పిస్తుంటారు. ఇది ఏటా జరిగే ప్రక్రియ. ఈ ఏడాది గుడివాడలో ఇద్దరు ప్రముఖ డీలర్లు రూ.కోట్ల సరుకును దిగుమతి చేసుకున్నారు. దీనికి ఎలాంటి వేబిల్లులు, ప్రభుత్వానికి పన్నులు చెల్లించలేదు. ఈ ఇద్దరు డీలర్లు రూ.కోటి సరుకే తమ వద్ద ఉన్నట్టు చూపించారు. వాస్తవానికి వారి వద్ద రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు విలువచేసే సరుకు ఉంది. దీన్ని వారు ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగు జిల్లాలోని వ్యాపారులకు సరఫరా చేశారు. ఎలాంటి బిల్లులు లేకుండా అంత మొత్తంలో సరుకును దిగుమతి చేసుకున్న ఈ డీలర్లతో పాటు మినీ హెూల్‌సేల్ డీలర్ల గోదాములు, షాపుల్లో తనిఖీలు చేయకుండా భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నారు.

ఆ నలుగురు కనుసన్నల్లో.

గుడివాడలోని ఇద్దరు ప్రముఖ హెూల్‌సేల్ డీలర్లతో పాటు మినీ హెూల్‌సేల్ వ్యాపారుల నుంచి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేశారు. డివిజన్‌లో పనిచేసే ఇద్దరు అధికారులు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ల కనుసన్నల్లో ఈ దీపావళి డీల్ నడిచినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాణిజ్యపన్నుల శాఖలోని ఉద్యోగవర్గాలు దీన్ని ధ్రువీకరిస్తున్నాయి. వ్యాపారులకు, అధికారులకు మధ్య ఒక ఎస్టీపీ (సేల్స్‌ట్యాక్స్ ప్రాక్టీషనర్) అనుసంధానకర్తగా వ్యవహరించాడు. జీఎస్టీ తగ్గింపునకు సంబంధించిన అవగాహన కార్యక్రమంలో అధికారులు మచిలీపట్నంలో సూపర్ జీఎస్టీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటుచేసే హడావిడిలో ఉన్నారు. దీన్ని అదునుగా తీసుకున్న ఈ నలుగురు కలిసి ఎస్టీపీ ద్వారా వసూళ్ల కథను నడిపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణకు ఆదేశిస్తారా, ఇదంతా మామూలే అన్నట్టుగా వదిలేస్తారా చూడాలి.

# జగన్ ఆరోపణలు అవాస్తవం

**ఆయన మాటలను జనం నమ్మే స్థితిలో లేరు**

**వైసీపీ హయాంలో మద్యం అమ్మకాల్లో పెద్ద ఎత్తున దోపిడీ**

**ఎంపీ సీఎం రమేశ్ ధ్వజం**



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :** మాజీ ముఖ్యమంత్రి జగన్ తప్పుడు ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని ప్రయత్నిస్తున్నారని, ఇటువంటి వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. గురువారం సాయంత్రం ఇక్కడ తన క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. వైసీపీ హయాంలో మద్యం అమ్మకాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని రమేశ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలో వున్నప్పుడు మద్యం అమ్మకాల్లో విపరీతమైన దోపిడీ జరగడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. డిస్టిలరీలను వైసీపీ నేతలు తమ ఆధీనంలోకి తీసుకుని, నాణ్యతలేని మద్యాన్ని తయారు చేశారని, ఈ మద్యాన్ని ప్రభుత్వ దుకాణాల ద్వారా విక్రయించి, మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశారని ఆరోపించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సొంత మనుషులను పెట్టుకొని భారీగా దోచేశారని విమర్శించారు. వైసీపీ అధికారంలో వున్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేస్తే.. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ ఉద్యోగులు నిరసన తెలిపారని, ఐటీ రంగం అభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషికి ఇదే నిదర్శనమన్నారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తే ఉత్తరాంధ్ర ఎంత అభివృద్ధి చెందుతుందో ప్రజలకు తెలుసని, జగన్ అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని సీఎం రమేశ్ అన్నారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, అసత్య ప్రచారాలు, శవ రాజకీయాలకు కేరాఫ్ జగన్ అని ఎద్దేవా చేశారు. మద్యం విధానంపై మాట్లాడే నైతిక అర్హత జగన్మోహన్‌రెడ్డికి లేదన్నారు. అధికారంలోకి వస్తే మద్యాన్ని సంపూర్ణంగా నిషే?ధిస్తానని చెప్పిన ఆయన.. చివరికు నకిలీ బ్రాండ్లతో కోట్లాది రూపాయలు దోచుకున్నారని ధ్వమెత్తారు. జగన్ పాలనలో నాసిరకం మద్యం తాగి 30 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. కొవిడ్ సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. సమావేశంలో బీజేపీ నాయకులు చొక్కాకుల వెంకటరావు, సురేంద్ర మోహన్ ఉన్నారు.

# నేడు రాజయ్యపేటకు కలెక్టర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :** కలెక్టర్ విజయకృష్ణన్ శుక్రవారం నక్కపల్లి మండలం రాజయ్యపేట వెళ్లనున్నారు. బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటును వ్యతిరేకిస్తూ సుమారు ఆరు వారాలుగా మత్స్యకారులు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 12వ తేదీన మత్స్యకారులు నక్కపల్లి వరకు ర్యాలీగా వచ్చి జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో సుమారు నాలుగు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. డివిజన్‌స్థాయి అధికారులు నచ్చజెప్పినా.. మత్స్యకారులు ఆందోళన విరమించలేదు. దీంతో కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. త్వరలో రాజయ్యపేటకు వచ్చి, అన్ని విషయాలపై మత్స్యకారులతో మాట్లాడతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. వాస్తవంగా కలెక్టర్ గత వారమే రాజయ్యపేట వెళ్లాల్సి వుంది. కానీ వ్యక్తిగత కారణాల వల్ల ఆమె పర్యటన వాయిదా పడింది. శుక్రవారంం కలెక్టర్‌తోపాటు ఎస్పీ కూడా రాజయ్యపేట వెళుతున్నారు. మత్స్యకారుల సమస్యలపై వారితో శాంతియుతంగా చర్యలు జరిపి, వారి అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతారని తెలిసింది.నేతలను గృహనిర్బంధం చేయొద్దు అధికారులకు మత్స్యకారుల వినతికలెక్టర్ విజయకృష్ణన్ గురువారం రాజయ్యపేట పర్యటన సందర్భంగా నేతలెవరినీ గృహనిర్బంధం చేయవద్దని మత్స్యకార నేతలు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ నరసింహమూర్తి, సీఐ మురళీ గురువారం రాజయ్యపేట వెళ్లి మత్స్యకారులతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం పది గంటలకు కలెక్టర్ ఇక్కడకు వస్తారని చెప్పారు. అయితే తమ పోరాటానికి ఆది నుంచీ మద్దతు ఇస్తున్న సీపీఎం నేత అప్పలరాజు, వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ, శీరం నరసింహమూర్తి, గుర్రాజుపేటకు చెందిన దాట్ల ఉమాదేవి, సీసీఐ నేత దొరబాబులను గృహనిర్బంధం చేయకూడదని, కలెక్టర్ సమక్షంలో వారు కూడా మాట్లాడేందుకు అనుమతులివ్వాలని మత్స్యకారులు కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని తహశీల్దార్ చెప్పారు. కాగా కలెక్టర్ పర్యటన నేపథ్యంలో నక్కపల్లి హైవే జంక్షన్ నుంచి రాజయ్యపేట వరకు పోలీస్ బలగాలను మోహరించనున్నట్టు తెలిసింది.

# భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న కాలువలను పరిశీలించిన కాగిత



పెడన, ( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 23 పెడన నియోజకవర్గంలో పలు పంచాయతీలలో ప్రమాదకరంగా మారిన డ్రైన్ లను కాలువలను పరిశీలించిన పెడన శ్యాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రాష్ట్రానికి తుఫాను లేదా వాయుగుండం కావలి–మచిలీపట్నం మధ్యలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ నిపుణలు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో కోస్తా అంతటా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఇప్పటికే అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుదని.

బంగాళాఖాతంలో తీవ్ర అల్ప ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పెడన నియోజకవర్గం ప్రజలకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పలు సూచన తెలియజేశారు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయాలని భారీ వర్షం కారణంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, పెడన నియోజకవర్గం పరిధిలో తీర ప్రాంతం ఎక్కువ ఉన్నందున పిడుగులు పడే అవకాశాలు ఉన్నందున చెట్ల కింద నిలబడరాదని సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని పాతబడిన భవనాల్లో నివాసం ఉండరాదని మరియు లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వాళ్ళకి ఎటువంటి సమస్య లేకుండా కాల్వ లలో పేరుకుపోయిన గుర్రప్ప డెక్కలను, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూడాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది. కలగకుండా చూడాలని డీసీ చైర్మన్ లకు నీటి సంఘం అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను ఆందోళన చెందుద్దని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు మండల పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు డీసీ చైర్మన్లు బొర్రా కాశీ నీటి సంఘం అధ్యక్షులు, మరియు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# కందుకూరును ప్రకాశం జిల్లాలో ముమ్మాటికి కలుస్తుంది..

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :** నెలల కాలంలో తాను ప్రజా సంక్షేమం కోసం నిరంతరాయంగా, కష్టించి పనిచేస్తున్నానని, తనకు ఓట్లు వేసి ఆశీర్వదించిన రెండు లక్షల 40 వేల మంది ప్రజల యొక్క ఉద్ధరణ కోసం తాను వ్యాపారాలు సైతం పక్కన పెట్టుకుని నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండదండలు అందిస్తున్నానని, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. పట్టణంలోని పామూరు రోడ్ లో ఉన్న తన కార్యాలయంలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో రాళ్లపాడు కు 1.5 టిఎంసిల నీరు కూడా వచ్చేది కాదని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంపూర్ణంగా నీటి నిల్వ సామర్థ్యం వచ్చిందని, రాళ్లపాడు అభివృద్ధి కోసం 9. సంవత్సరాల క్రితమే జీవో. ఉన్న, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దీంతో అక్కడి రైతాంగం అనేక ఇక్కట్లు పడ్డారని, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.దశాబ్ద కాలంగా చేయలేని పనులను తాము కేవలం16. నెలల్లో చేసామన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న నియోజకవర్గాన్ని చూచి ఓర్వలేక, కొంతమంది సీనియర్ సిటిజన్స్ అని చెప్పుకుంటూ., ప్రతి చిన్న దానికి కులాలను ఆపాదించడం బాధాకరమన్నారు.నియోజకవర్గంలో 1800. ఎకరాల గర్భ కంద్రిక భూములను గర్భ కంద్రిక నుండి విముక్తి చేశామన్నారు.కందుకూరులో ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించి, అక్కడ పేరుకుపోయి ఉన్న 70000 టన్నుల చెత్తను శుభ్రం చేయించడం జరిగిందని, దానికోసం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి క%శీ%ఫ్యాక్టర్ ను తెచ్చామని ఆయన వివరించారు.ఎం ఐ జీ, లేఔట్ 22.(ఏ) లో నమోదై ఉంటే, తాను 17 .సార్లు దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయాలు చుట్టూ తిరిగి దాన్ని 22. (ఏ) నుండి తొలగించేటట్లు చేసామన్నారు. 90.వ దశకంలో ఎన్జీవో కాలనీ లేఔట్ వేస్తే , అది 22. (ఏ) లో ఉండి ,చిరుద్యోగులు నాన ఇబ్బందులు పడుతుంటే, దాన్ని కూడా పదుల సార్లు ఎండోమెంట్ కార్యాలయాలు చుట్టూ, తిరిగి ఆ సమస్యను పరిష్కరించానని ఆయన చెప్పారు. 01.10. 2025. న ఈ సమస్యలు కొలిక్కి తెచ్చినట్లు, తెలిపారు.ప్రజలకు ఉ




పయోగపడే పనులు చేయడం తప్ప కులాల కుంపట్లు పెట్టడం తనకు తెలియదన్నారు.నియోజకవర్గంలో గతంలో

ఎప్పుడూ ,లేనివిధంగా లింకు రోడ్లు ఏర్పాటు చేసిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.దార కాని పాడు ఘటన భాద్యులపై బిఎన్ఎస్ సెక్షన్లు 302. 307. కింద కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. దీన్ని కొందరు కుహనా రాజకీయ శక్తులు కులాన్ని రాజకీయాలకు ఆపాదించడం బాధాకరమన్నారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీ. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,, మంత్రి నారాయణ హెూం శాఖ మంత్రి అనిత లతో ,ఒక కమిటీ వేసి ఘటన పూర్వపరాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాత వారికి న్యాయం చేసే విషయమై గంటపాటు తమతో మాట్లాడారన్నారు. అనంతరం 10 .ఎకరాల పొలం. 20 లక్షల నగదు అందజేయడం తోపాటు గాయపడిన వారికి కూడా 3 లక్షల రూపాయలు నగదును, ఆసుపత్రి వైద్య ఖర్చులను భరించే విధంగా ముఖ్యమంత్రి ఉదారంగా వ్యవహరించారన్నారు. తనను చిన్న వయసులోనే ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం 24. గంటలు పని చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ, అధ్యక్షులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, దామా మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, తెదేపా నాయకులు బెజవాడ ప్రసాద్, సిహెచ్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేటకు వెళ్లి.. సరిహద్దు దాటి విదేశీ కోస్టుగార్డులకు చిక్కుతున్న మత్స్యకారులు

**2018 నవంబరు 30న ఎచ్చెర్ల మండలం కె.మత్స్యలేశం మత్స్యకారులు పాకిస్థాన్ కోస్టుగార్డులకు చిక్కారు. గుజరాత్ నుంచి అరేబియా మహా సముద్రంలో చేపలవేటకు బయలుదేరిన వీరు పాకిస్థాన్ సరిహద్దు జలాల్లో ప్రవేశించారు. దీంతో అక్కడి కోస్టుగార్డులు అదుపులోకి తీసుకున్నారు. పాకిస్థాన్ జైల్లో 13 నెలల పాటు మగ్గిపోయారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అప్పటి విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ చొరవతో 2020 జనవరి 6న విడుదలయ్యారు. తాజాగా బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు చెందిన 8 మంది మత్స్యకారులు సముద్రంలో చేపలవేట సాగిస్తూ.. బంగ్లాదేశ్ సరిహద్దు జలాల్లో ప్రవేశించారు. అక్కడి కోస్టుగార్డు సిబ్బంది ఆ 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో మత్స్యకారులు, వారి కుటుంబాల్లో అలజడి రేగుతోంది.**




**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :** మత్స్యకారులకు వలసబాట ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా, వారి కోసం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నామని ప్రకటిస్తున్నా మత్స్యకారుల తలరాతలు మారడం లేదు. రణస్థలం మండలం దోనిపేట నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు వరకూ 193 కిలోమీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, పోలాకి, గార, శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో 164 మత్స్యకార గ్రామాలున్నాయి. జిల్లాలో ఫిషింగ్ హార్బర్లు కానీ, జెట్టీలు కానీ అందుబాటులో లేకపోవడంతో మత్స్యకారులు సంప్రదాయ రీతిలో వేటకే పరిమితమయ్యారు. ఇప్పటికీ నాటు పడవలపై ప్రమాదకర స్థితిలో వేట సాగిస్తున్నారు. స్థానికంగా వేట గిట్టుబాటు గాక జిల్లా నుంచి వేలాది మంది మత్స్యకారులు చెన్నై, గుజరాత్, ముంబాయి, పారాదీప్ వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. జిల్లాలో 60 వేల మంది మత్స్యకారులు ఉండగా.. అందులో 32వేల మంది ఉపాధి కోసం వలస బాట పట్టారంటే ఎలాంటి దుస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. వేటలో భాగంగా విదేశీ జలాల్లోకి ప్రవేశించి అక్కడి కోస్టుగార్డులకు చిక్కుతున్నారు. ఖైదీలుగా మారుతున్నారు. ఇటువంటి ఘటనలు ఎన్నో గతంలో జరిగాయి. ప్రమాదాల్లో మృత్యువాత పడిన వారు ఉన్నారు. అటువంటి విషాద సమయాల్లో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలు గుప్పిస్తున్నారు. తరువాత వాటి గురించే మరిచిపోతున్నారు. మత్స్యకారులకు సాంత్వన కలిగే శాశ్వత ప్రాజెక్టులేవీ జిల్లాలో నిర్మాణం కావడం లేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో మాత్రం హార్బర్లు, జెట్టీల నిర్మాణం తక్కువే. చాలా రాష్ట్రాల్లో సగటున 30 కిలోమీటర్లకు ఒక జెట్టీని నిర్మించారు. కానీ ఇక్కడ మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు. టీడీపీ హయాంలో భావనపాడులో హార్బర్ నిర్మాణానికి తలపెట్టగా దానిని మూలపేటకు మార్చారు. 2024 ఎన్నికలకు ముందు పనులు ప్రారంభించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా పనులు సాగుతున్నాయి. ఇది పూర్తయితే మత్స్యకారులకు లబ్ధి కలుగనుంది. కంటితుడుపు చర్యలే

ప్రభుత్వ రాయితీలు, పథకాల విషయంలో మత్స్యకారులు కంటితుడుపు చర్యలకే పరిమితమవుతున్నారు. వేట నిషేధ సమయంలో అందించే 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఇప్పటికీ చాలామంది అర్హులకు లబ్ధి అందలేదు. వేటలో భాగంగా కంటి సంబంధిత వ్యాధులకు గురవుతున్న మత్స్యకారులకు పింఛన్లు అందిస్తామన్న ప్రభుత్వ హామీ బుట్టదాఖలైంది. సరిగ్గా వేట సాగక ఏటా వేలాది మంది మత్స్యకారులు కుటుంబాలను గ్రామాల్లో విడిచిపెట్టి సుదూర ప్రాంతాలకు వలసపోతున్నారు.

# గ్రేటర్ ప్రతిపాదన వాయిదా! అసంపూర్తిగా ఉన్న సీవోసీ భవనం

## కొన్ని పంచాయతీలపై చర్చించాకే నిర్ణయం
## నేడు తిరుపతి కార్పొరేషన్ సమావేశం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :**తిరుపతి మహానగరిగా మారేందుకు తొలి అడుగు పడేక్రమంలోనే అడ్డుతగిలింది. ఓ ఎమ్మెల్యే అభ్యంతరం చెప్పడంతో తాత్కాలికంగా వాయిదా పడనుంది. కొన్ని పంచాయతీల విలీనంపై ప్రభుత్వ పెద్దలతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరినట్టు తెలిసింది. దీంతో శుక్రవారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో అజెండాలో చేర్చిన అంశంపై చర్చలేకుండా వాయిదా వేయనున్నారు. అయితే కొందరు వైసీపీ కార్పొరేటర్లు మాత్రం గ్రేటర్ తీర్మానాన్ని సమర్థిస్తున్నట్టు సమాచారం.

వైజాగ్, విజయవాడ తరహాలో తిరుపతిని అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఆ దిశగా తిరుపతిని గ్రేటర్ చేయాలని అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాలకు చెందిన 63 పంచాయతీలతో సిద్ధమైన ప్రతిపాదిత జాబితా మున్సిపల్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేసేందుకు అజెండాలో పొందుపరిచారు. నాలుగురోజుల క్రితం జరిగిన ప్రీకౌన్సిల్ మీట్‌లోనూ గ్రేటర్‌పై చర్చించారు. గ్రేటర్‌కు మేయర్ శిరీష కూడా సుముఖంగా ఉన్నట్టు తెలిసింది. కౌన్సిల్ తీర్మానాన్ని మహానగరిగా ఆమోదం కోరుతూ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో గ్రేటర్‌లో విలీనమవుతున్న పంచాయతీలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఓ ఎమ్మెల్యే అభ్యంతరం చెప్పడంతో వాయిదా పడనుంది. తిరుపతి కార్పొరేషన్ పరిధి చాలా తక్కువ. దీని పరిధి పెంచకపోతే అభివృద్ధి సాధ్యం కాదనేది ప్రభుత్వ వాదన. కాగా, తర్వాత జరగబోయే కౌన్సిల్ సమావేశంలో గ్రేటర్ అంశం ఉంటుందని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు.

గ్రేటర్ ప్రయోజనాలివీ..

పంచాయతీల నుంచి నగరపాలికలో చేరితే సత్వరం పురసేవలు అందుబాటులోకి వస్తాయి. నగరాభివృద్ధి వేగవంతమవుతుంది. రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, వ్యర్థాల నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అభివృద్ధికి నిధులు అందుబాటులో ఉంటాయి. పరిశ్రమలు, ఐటీ పార్కులు, హౌసింగ్ ప్రాజెక్టులు విస్తరించేందుకు అవకాశం లభిస్తుంది. స్థానిక ఉద్యోగాలు పెరుగుతాయి. భూముల విలువ పెరిగే అవకాశం ఉంది. రాజకీయ ప్రాధాన్యం పెరుగుతుంది.

ప్రతికూలతలు

పంచాయతీ పరిధిలో వసూలు చేసే పన్నులకన్నా మున్సిపల్ పరిధిలో ఎక్కువ. పంచాయతీలో భవన నిర్మాణ అనుమతులు సులభంగా వస్తాయి. కార్పొరేషన్ అయితే టౌన్ ప్లానింగ్ నిబంధనలు క్లిష్టంగా ఉంటాయి. పరిధి పెరగడం వల్ల సమర్థంగా సేవలు అందించడం కష్టం కావచ్చు.

గ్రేటర్ ప్రతిపాదిత పంచాయతీల సంఖ్య: 63
ప్రస్తుత మున్సిపల్ పరిధి: 30.17 కి.మీ
ఆదాయం : రూ.149 కోట్లు
ప్రతిపాదిత పరిధి : 299 కి.మీ
విలీనంతో వచ్చే ఆదాయం: రూ33 కోట్లు
నగర జనాభా: 4.52 లక్షలు
63 గ్రామాల జనాభా: 2.98 లక్షలు
ప్రభావిత మండలాలు: తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు

కాలనీల పేర్లు మార్పు

తిరుపతి స్కావెంజర్స్ కాలనీ పేరును స్వచ్ఛతేశ్వర కాలనీ, ఏకలవ్య కాలనీ, సుదాసు కాలనీ, శంభూకుల కాలనీల పేర్లను కౌన్సిల్ ముందు తీసుకురానున్నారు. జ్యోతి లెప్రసీ కాలనీ పేరునూ జ్యోతి కాలనీగా మార్చనున్నారు. ఎస్జీఎస్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డుకు మాజీ ఎమ్మెల్యే మబ్బు రామిరెడ్డి రోడ్డుగా పేరు పెట్టే అంశాన్ని అజెండాలో ఉంచారు. ఈట్ స్ట్రీట్ త్వరితగతిన ఏర్పాటుచేసేందుకు, ఉద్యోగుల పదోన్నతులు, పీఆర్వోవోల నియామకంతో పాటు పలు అభివృద్ధిపనులతో కూడిన 108 అంశాలపై చర్చించనున్నారు.

సీవోసీ భవనం పూర్తికి కసరత్తు

రూ.25 కోట్ల రుణంపై నేడు కౌన్సిల్‌లో చర్చ

తిరుపతిలో కార్పొరేషన్ భవన నిర్మాణం పూర్తికి కసరత్తు మొదలైంది. రూ25కోట్ల రుణంతో ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలని నగరపాలకసంస్థ సంకల్పిస్తోంది. దీనికి మంత్రి నారాయణ అంగీకరించినట్టు తెలిసింది. శుక్రవారం నాటి కౌన్సిల్ సమావేశంలో దీనిపై చర్చించనున్నారు. 2018లో టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో సిటీ ఆపరేషన్ సెంటర్ (సీవోసీ) నిర్మించాలని ప్రతిపాదించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ళ తర్వాత రూ.71కోట్లతో భూమి పూజ చేశారు. రెండేళ్లలో 20 శాతం పనులు కూడా పూర్తిచేయలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాదిలోనే 60 శాతం పనులు (మొత్తం 80 శాతం) పూర్తయ్యాయి. కాంట్రాక్టర్‌కు బిల్లులు నిలిచిపోవడంతో మిగిలిన పనులను ఆపేశారు. మరో రూ.40కోట్లు ఉంటే భవనం పూర్తవుతుందని అంచనా. తొలుత రూ.25కోట్లు కాంట్రాక్టర్‌కు చెల్లిస్తే ఆగిన పనులు మొదలు పెట్టొచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఐకానిక్ భవనంలా..

శ్రీవారి నామాలు ప్రతిబింబించేలా.. సుమారు 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఐదు అంతస్తులతో సీవోసీ భవనం రూపుదిద్దుకుంటోంది. నగర భద్రతకు పెద్దపీట వేస్తూ కమాండ్ కంట్రోల్ వ్యవస్థతో పాటు సిటిజన్ సర్వీసెస్, ఎన్విరాన్మెంట్ సైన్సెస్, నీరు, విద్యుత్ వినియోగ వివరాలను ఈ సెంటరు నుంచి పర్యవేక్షించొచ్చు. పీజీఆర్ఎస్ వినతుల స్వీకరణకు ప్రత్యేక హాలు ఉండనుంది. ఇక, మేయర్, డిప్యూటీ మేయర్ల ఛాంబర్లు, కౌన్సిల్ సమావేశ మందిరంతో పాటు కమిషనర్ ఛాంబర్, విభాగాధిపతులకు ప్రత్యేక గదులు ఉంటాయి.

# ఎస్పీడీసీఎల్‌లో భారీ అవినీతి సంతోషరావు హయాంలో అక్రమాలు ప్రారంభం

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :** తిరుపతిలోని సదరన్ డిస్కం (ఎస్పీడీసీఎల్)లో భారీ అవినీతి జరిగిందని ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్, ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపించారు. గురువారం సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ ప్రతినిధులతో పాటు ఆయన తిరుపతి ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ శివశంకర్‌ను కలసి విద్యుత్ పరికరాల కొనుగోళ్ళలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలంటూ ఫిర్యాదు చేశారు. అనంతరం కార్యాలయం వెలుపల సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నలమోతు చక్రవర్తితో కలసి మీడియాతోనూ ఆయన మాట్లాడారు. 'ఎస్పీడీసీఎల్‌లో అవినీతి కొత్త ఒక స్థాయికి పరిమితమై ఉండేది. 2023లో సీఎండీగా సంతోషరావు వచ్చాకే భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు ప్రారంభమయ్యాయి. విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో నిబంధనలు పాటించలేదు. అధిక ధరలతో కొనుగోలు చేశారు. వీటి వివరాలు కోరుతూ సమాచార హక్కు చట్టం కింద డజను సార్లు దరఖాస్తు చేసినా ఎస్పీడీసీఎల్ స్పందించలేదు. మా దరఖాస్తులపై మొదటి, రెండవ అప్పీళ్ళకు వెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో నల్లమోతు చక్రవర్తి రాత్రింబవళ్ళూ కష్టపడి ఆధారాలు సేకరించారు. కేసు వేయడానికి అవసరమైన వివరాలు సమకూర్చారు. నెలన్నర రోజులుగా రెండు మూడు వేదికల నుంచి ఈ వివరాలను ప్రజల ముందుంచుతున్నాం. మా ప్రయత్నాలు ఫలించో లేక యాదృచ్ఛికంగానో సంతోషరావును ఇటీవల ప్రభుత్వం రిలీవ్ చేసింది' అని ఏబీవీ పేర్కొన్నారు. తమ వద్దనున్న ఆధారాలతో ప్రస్తుత సీఎండీ శివశంకర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. తాను కొత్తగా వచ్చినందున పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడానికి కొంత వ్యవధి కోరారని ఆయన వివరించారు.

ఆ అవినీతి భారం ప్రజలపైనే

ఎస్పీడీసీఎల్‌లో జరిగే అక్రమాలకు అంతిమంగా ప్రజలే బాధితులవుతున్నారని ఏబీ వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తంచేశారు. విద్యుత్ పరికరాలను అధిక ధరలకు కొంటే ఆ భారం వినియోగదారులైన ప్రజలపైనే పడుతుందన్నారు. రూపాయి వస్తువును రూ.మూడుకు కొంటే ఆ తేడాను ప్రజలే భరించాల్సి



వస్తుందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుంటే వారు పారిపోతారని, ఆ డబ్బు ఇపుడైనా, ఐదేళ్ల తర్వాతైనా చెల్లించాల్సింది ప్రజలేనన్నారు. 'ఇక ప్రజల నుంచి వసూలు చేసిన సర్‌ఛార్జీ రూ. 900 కోట్లు తిరిగి చెల్లించడానికి కూడా ఎస్పీడీసీఎల్ వాయిదాలు పెడుతోంది. యూనిట్‌కు 11 పైసలు చొప్పున ఆరు నెలల్లో తిరిగి చెల్లిస్తామంటున్నారు. అలా చేసినా ప్రజలకు ఎంతోకొంత ఉపశమనం కలిగించినట్లే' అని పేర్కొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ఎస్పీడీసీఎల్‌లో అక్రమాలపై తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని వెంకటేశ్వరరావు, నల్లమోతు చక్రవర్తి వెల్లడించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను ఆహ్వానించామన్నారు. ఎస్పీడీసీఎల్‌లో అక్రమాలపై తమ వద్ద వున్న పూర్తి వివరాలను సమావేశంలో వెల్లడిస్తామన్నారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నేతలతో పాటు బాధ్యత కలిగిన ప్రజలెవరైనా వచ్చి తమ వద్ద వున్న సమాచారం ఇవ్వచ్చునన్నారు. వీరితో పాటు డాక్టర్ బాబు సింగిరి నలగాంపల్లి సురేష్ తదితరులున్నారు.

# లే 'అవుట్'లు!

- ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకురాని లబ్ధిదారులు
- తోట్లవల్లూరు మండలంలో ఖాళీగా 9 లే అవుట్‌లు
- రొయ్యూరు లే అవుట్ మధ్యలో వైసీపీ నేత పొలం
- ఇళ్ల స్థలాల భూమిలోనూ వరినాట్లు వేసిన వైనం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా :**గత వైసీపీ ప్రభుత్వంలో తోట్లవల్లూరు మండలంలో జగనన్న కాలనీల నిర్మాణానికి జరిగిన భూముల కొనుగోలు పెద్ద అవినీతి కూపంగా మారింది. మండలంలోని 16 గ్రామాల్లో 20 జగనన్న లే అవుట్‌లు వేశారు. వీటిల్లో తొమ్మిది లే అవుట్‌లలో నేటికీ ఒక్క గృహం కూడా నిర్మాణం కాలేదంటే అవి ఎంత అధ్వాన్న ప్రదేశాల్లో ఉన్నాయో అర్థమవుతోంది. రొయ్యూరు, యాకమూరు, బొడ్డపాడు, చినపులిపాక, వల్లూరుపాలెం లే అవుట్‌లు నాటి వైసీపీ ప్రభుత్వంలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలకు దర్పణం పడుతున్నాయి.

వైసీపీ నేత భూమి చుట్టూ లేఅవుట్!

రొయ్యూరులో ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగులకోడు డ్రెయిన్ పక్కన కొనుగోలు ఏసిన 3.14 ఎకరాల వ్యవసాయ భూమి భారీ అవినీతి, అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందని విమర్శలు వస్తున్నాయి. ఓ వైసీపీ నేత భూమి చుట్టూ జగనన్న లే అవుట్ వేశారు. ఆ వైసీపీ నేత భూమికి విలువ పెంచేందుకు మాత్రమే ఇది ఉపయోగపడింది. ఇక్కడ 111 ప్లాట్లు వేసి పట్టాలు పంపిణీ చేసినా స్థలం మెరక, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించకుండా వదిలేశారు. కేవలం కరెంటు స్తంభాలు మాత్రమే వేశారు. వర్షం వస్తే మోకాలు లోతు మురుగు చేరుతోంది. ఇక్కడ ఒక్క లబ్ధిదారుడు గృహం నిర్మించేందుకు ముందుకురాని పరిస్థితి నెలకొంది. రొయ్యూరు జగనన్న లే అవుట్‌లోకి ఓ రైతు చొచ్చుకు వచ్చి వరినాట్లు కూడా వేయటం గమనార్హం.

యాకమూరులో మరీ దారుణం

యాకమూరులో కనకవల్లి డ్రెయిన్ అవతల దారీతెన్నులేని చోట పక్కా వైసీపీ సానుభూతి రైతుకు చెందిన 3.27 ఎకరాల లోతట్టు భూమిని అధికారులు సేకరించారు. 126 ప్లాట్లతో లే అవుట్ వేసి, 120 మందికి పట్టాలు పంపిణీ చేశారు. కనీసం ప్లాట్లు మెరక కూడా చేయకుండా వదిలేశారు. ఇక్కడకు రావాలంటే కనకవల్లి డ్రెయిన్‌పై కొత్తగా వంతెన నిర్మాణం చేపట్టాలి. లేదంటే తోట్లవల్లూరు రోడ్డు నుంచి డొంక మార్గంగా రావాలన్నా సాధ్యం కాని పరిస్థితి ఉంది.

బొడ్డపాడు, చినపులిపాకలో పొలాల మధ్య లే అవుట్‌లు

బొడ్డపాడులో పెద ఓగిరాల వెళ్లే రోడ్డు వెంట చెరువు అవతల మాగాణి పొలాల మధ్య 2.75 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి 90 ప్లాట్లు వేసి, 89 మందికి పట్టాలు పంపిణీ చేశారు. చినపులిపాకలో వల్లూరుపాలెం రోడ్డు వెంట కాలినడక దారి లేని చోట పొలాల మధ్య 2.29 ఎకరాలు కొనుగోలు చేసి 93 ప్లాట్లు వేసి 76 మందికి పట్టాలు ఇచ్చారు. లే అవుట్‌ల మెరక చేయలేదు.

వల్లూరుపాలెంలో మెరక చేసినా నిరుపయోగమే!

వల్లూరుపాలెంలో బస్‌షెల్టర్ నుంచి ఏనుగులకోడు డ్రెయిన్‌కు వెళ్లే డొంక పక్కన గ్రామానికి దూరంగా 5.53 ఎకరాల్లో జగనన్న లే అవుట్ వేసి 220 మందికి పట్టాలు పంపిణీ చేశారు. స్థలాలకు మెరక తోలినా ప్రజలు గృహాల నిర్మాణానికి వెనుకంజ వేస్తున్నారు. పెనమకూరు లే అవుట్‌లో ఒకరిద్దరు నిర్మాణాలు చేపట్టి వదిలేశారు.

తోట్లవల్లూరులో నాటి ప్రభుత్వ వైఫల్యం!తోట్లవల్లూరులో సుమారు 600 మంది లబ్ధిదారులను గుర్తించి 40 ఏళ్ల నుంచి 23 మంది ఎస్సీలు సాగు చేసుకుంటున్న తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమిని బలవంతంగా తీసుకుని జగనన్న లే అవుట్ వేయగా, ఎస్సీలు హైకోర్టులో కేసు వేసి స్టే తెచ్చుకున్నారు. నాటి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, వైసీపీ నేతలు ఒక్కో ఎస్సీకి రూ.5 లక్షలు, మూడు సెంట్లు స్థలం ఇస్తామని, కోర్టులో కేసు ఉపసంహరించుకోవాలని ప్రతిపాదన చేశారు. దానికి ఎస్సీలు అంగీకరించారు. ఇంతలో ప్రభుత్వ భూమికి పరిహారం ఎలా ఇస్తామని చెప్పి తోట్లవల్లూరు విద్యుత సబ్‌స్టేషన్ డొంకలో భద్రిరాజుపాలేనికి చెందిన వైసీపీ రైతుల నుంచి పదెకరాల భూమిని కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఉండగా, సదరు రైతులకు డబ్బు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూములకు రేట్లు పెరగటంతో తమ భూములను వెనక్కి ఇచ్చేయాలని సదరు రైతులు రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చారు. దీంతో ఆ పదెకరాలు వెనక్కి వెళ్లిపోయే దుస్థితి ఏర్పడింది.

# తిరుమల వెంకన్నకు ఉన్న బంగారం ఎంతో తెలుసా..? విలువ లెక్కకడితే..

**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 23 క్రిష్ణా ::**తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు అపర కుబేరుడు, బంగారు స్వామి. వెలకట్టలేని వజ్ర వైడూర్యాలు, వేల కోట్ల విలువైన ఆస్తులతో దేశ విదేశాల భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా ఉన్నాడు. ఇప్పుడు ఆ స్వామి ఆస్తుల విలువ మరింతగా పెరుగుతోంది. సామాన్యుడి నుంచి సంపన్నుడి దాకా ప్రతి భక్తుడు సమర్పించే కానుకలు, దాతలు ఇచ్చే విరాళాలు.. ఇవన్నీ తిరుమలేశుడి ఖజానాను నింపుతున్నాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అందుతున్న విరాళాల వెల్లువతో టీటీడీ ఆదాయం గణనీయంగా పెరిగింది.ఇప్పటికే టీటీడీ వద్ద సుమారు రూ. 21 వేల కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, దాదాపు 12 వేల కిలోల స్వచ్ఛమైన బంగారం జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్‌గా ఉన్నాయి. అంటే గ్రాము పదివేల చొప్పున లెక్కకడితే రూ. 1.2 లక్షల కోట్లు ఉన్నట్లు అవుతుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పడిన కొత్త టీటీడీ పాలకమండలి పదవీ కాలం 11 నెలలు పూర్తవుతున్న వేళ.. ఈ వ్యవధిలోనే రికార్డు స్థాయిలో విరాళాలు చేరాయి. 2024 నవంబర్ 1 నుంచి 2025 అక్టోబర్ 16 వరకు భక్తులు, దాతలు టీటీడీ వివిధ ట్రస్ట్‌లకు సమర్పించిన విరాళాల మొత్తం రూ. 918.6 కోట్లు.ట్రస్ట్‌లవారీగా పరిశీలిస్తే.. ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు అత్యధికంగా రూ. 338.8 కోట్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ. 252.83 కోట్లు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు రూ. 97.97 కోట్లు, ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ. 66.53 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ. 56.77 కోట్లు, ఎస్వీ విద్యాదాన ట్రస్ట్‌కు రూ. 33.47 కోట్లు, బర్డ్ ట్రస్ట్‌కు రూ. 30.02 కోట్లు, ఎస్వీ సర్వశ్రేయస్ ట్రస్ట్‌కు రూ. 20.46 కోట్లు, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్‌కు రూ. 13.87 కోట్లు, ఎస్వీబీసీకు రూ. 6.29 కోట్లు, స్విమ్స్‌కు రూ. 1.52 కోట్లు విరాళాలుగా అందాయి. వీటిలో ఆన్‌లైన్ ద్వారా రూ. 579.38 కోట్లు, ఆఫ్‌లైన్ ద్వారా రూ. 339.20 కోట్లు విరాళాలు చేరినట్లు టీటీడీ లెక్కలు వెల్లడిస్తున్నాయి.



# సినిమా



## మెగా ఫ్యాన్స్ సంబరాలు

మెగా కపుల్ రామ్ చరణ్-ఉపాసన మరోసారి అమ్మానాన్నలు కాబోతున్నారు. తాజాగా ఉపాసనకు సీమంతం ఘనంగా నిర్వహించారు. మెగా కుటుంబ సభ్యులతో పాటు కామినేని కుటుంబీకులు ఈ సీమంతం వేడుకకు హాజరయ్యారు. రెండోసారి తల్లిగా ప్రమోషన్ పొందనున్న ఉపాసనను అశీర్వదించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరలవుతున్నాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు రామ్ చరణ్- ఉపాసన దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే ఈ ఆనందంలో తేలుతుండగానే మరో గుడ్ న్యూస్ చెప్పింది ఉపాసన తల్లి శోభనా కామినేని. రామ్ చరణ్-ఉపాసనలు ట్విన్ బేబీస్ కు పుట్టబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. 'దీపావళి కచ్చితంగా మాకు ఒక సంతోషకరమైన డబుల్ ధమాకా ఇచ్చింది! అనిల్, నేను వచ్చే ఏడాది ఉపాసన- రామ్ చరణ్ కవలలను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ సంవత్సరం సంతోషంగా, ప్రకాశవంతంగా మారింది' అంటూ పోస్ట్ పెట్టింది శోభన కామినేని. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. దీనిని చూసిన మెగాభిమానులు, నెటిజన్లు రామ్ చరణ్- ఉపాసనలకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతున్నారు.

కాగా ఉపాసన సీమంతం వేడుకకు పలువురు సినీ ప్రముఖులు కూడా హాజరయ్యారు. హీరో వెంకటేష్ తన సతీమణితో కలిసి ఈ వేడుకకు రాగా అక్కినేని నాగార్జున ఫ్యామిలీ సైతం సందడి చేసింది. మెగా ఫ్యామిలీ నుంచి వరుణ్ తేజ్, నాగబాబు, లావణ్య త్రిపాఠి, వైష్ణవ్ తేజ్, పవన్ కల్యాణ్ సతీమణి ఉపాసన సీమంతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా తన భర్త విఘ్నేశ్ శివన్, పిల్లలతో కలిసి ఈ ఫంక్షన్ కు హాజరైందిఇక సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం పెద్ది సినిమాలో నటిస్తున్నాడు రామ్ చరణ్. ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా. ఇప్పటికే చాలాభాగం షూటింగ్ పూర్తి చేసుకున్న పెద్ది సినిమా వచ్చే ఏడాది మార్చి 27న రామ్ చరణ్ పుట్టిన రోజు కానుకగా రిలీజ్ చేయనున్నారు.





## తమలపాకుతో దీర్ఘకాలిక మొండి దగ్గు హుష్! ఎలా వాడాలంటే..

వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడు చాలా మందికి దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. అయితే కొందరికి దగ్గు ఎంతకూ తగ్గదు. అన్ని సీజన్లలో దగ్గు వేదిస్తుంటుంది. ఇలాంటి దీర్ఘకాలిక దగ్గు సమస్యలకు గతంలో నానమ్మలు, అమ్మమ్మలు వివిధ ఇంటి చిట్కాలను వినియోగించేవారు. దీర్ఘకాలిక దగ్గుకు తమలపాకులను కాల్చి వాటి బూడిదను తేనెతో కలిపి పిల్లలకు పట్టిస్తే దగ్గు ఇట్టే మాయం అయ్యేంది. ఇది సాంప్రదాయ జానపద ఔషధం. పూర్వ కాలం నుంచి చాలా ఇళ్లలో అమ్మమ్మలు ఈ చిట్కాను అనుసరించేవారు. తమలపాకు, తేనెలో ఎలాంటి ఔషధ గుణాలు ఉంటాయో, ఇది దగ్గుకు ఎలా పని చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..తమలపాకుల్లో ఔషధ గుణాలు

దగ్గు నిరోధక లక్షణాలు

ఆయుర్వేదం, సాంప్రదాయ వైద్యంలో వినియోగించే తమలపాకులను దగ్గు, బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలకు ఉపయోగిస్తారు. దీని కఫహర లక్షణాలు కఫం లేదా శ్లేష్మం తొలగించడంలో సహాయపడతాయి.

యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ

తమలపాకులలో సూక్ష్మక్రిములను తొలగించడంలో, గొంతు మంటను తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు తమలపాకులో ఉంటాయి. తమలపాకుతోపాటు దగ్గు చికిత్సలో తేనె కూడా ప్రభావం పనిచేస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది. దాని ఔషధ గుణాలు ఏమిటంటే..


సహజ దగ్గు అణిచివేత

తేనె సహజ దగ్గును అణిచివేస్తుంది. దీని మందపాటి జిగట గొంతులోని వాపు కణజాలాలపై రక్షణ పొరను సృష్టిస్తుంది. తద్వారా గొంతు చికాకును తగ్గిస్తుంది. దగ్గును సైతం క్రమంగా తగ్గిస్తుంది.

యాంటీమైక్రోబయల్ లక్షణాలు

తేనెలో సహజ యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి.

తమలపాకులను కాల్చిన బూడిదలో తేనె కలిపి సేవిస్తే దగ్గు తగ్గుందనడానికి నిర్దిష్ట శాస్త్రీయ ఆధారాలు లేవు. అయితే ఆ సాంప్రదాయ వైద్య పద్ధతిలో ఆకులను కాల్చడం వల్ల వాటిలోని కొన్ని భాగాలు కేంద్రీకృతమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది అనారోగ్య సమస్యలకు మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. తమలపాకుల కఫహర, శోథ నిరోధక లక్షణాలు దగ్గు నుంచి ఉపశమనం పొందడంలో పనిచేస్తాయి. ఇది గొంతు అసౌకర్యాన్ని తగ్గించడంలోనూ ప్రభావవంతంగా ఉంటుంది. అయితే ఉపయోగించే ముందు తమలపాకు కాల్చిన బూడిద నాణ్యత చాలా ముఖ్యం. సాధారణంగా తమలపాకు రసం లేదా తమలపాకు టీ సురక్షితమైనదిగా భావిస్తుంటారు. అదే తమలపాకులను కాల్చి తేనెతో కలిపే విధానంలో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది దీర్ఘకాలిక దగ్గు సందర్భాలలో దీనిని వినియోగిస్తారు.



## మీరూ ట్రై చేయండి..

మార్నింగ్ వాకింగ్ ఆరోగ్యానికి మంచిదన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా మంది ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేస్తుంటారు. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందించే వ్యాయామం. కానీ మీరెప్పుడైనా వెనుకకు నడవడానికి ప్రయత్నించారా? కొంతమందికి ఇది వ్యాయామమా కాదా అని అయోమయం కూడా కలుగుతుంది. మరికొందరు ఇది సరదా కోసం చేసే వ్యాయామం అని అనుకుంటారు. కానీ ఇలా రివర్స్ వాకింగ్ చేయడం ఇటీవల కాలంలో చాలా ప్రసిద్ధి చెందింది. దీనివల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటమే అందుకు కారణం. రివర్స్ వాకింగ్ ఆరోగ్యానికి ఎలా ప్రయోజనకరంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం..నిజానికి, రివర్స్ వాకింగ్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ వ్యాయామం శారీరక, మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు కూడా చెబుతున్నారు.

## న్యూజిలాండ్‌ను వణికించిన ప్రతీక రావల్ ..

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో భారత క్రికెట్‌లో ఒక కొత్త చరిత్ర క్రియేట్ చేసింది. యువ ఓపెనర్ ప్రతీక రావల్ న్యూజిలాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించింది. ఇది ఆమె వన్డే కెరీర్‌లో రెండో సెంచరీ కాగా, ఈ వరల్డ్ కప్‌లో తొలి సెంచరీ. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన కూడా సెంచరీ చేయడంతో, మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే తొలిసారిగా రికార్డు అయింది. తన సెంచరీతో పాటు, ప్రతీక అత్యంత వేగంగా 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది.నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ప్రతీక రావల్ తన బ్యాటింగ్‌తో అదరగొట్టింది. ఢిల్లీకి చెందిన ఈ యంగ్ బ్యాటర్, తన 23వ వన్డే ఇన్నింగ్స్‌లో 120 బంతులు ఎదుర్కొని తన కెరీర్‌లో రెండో సెంచరీని నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో రెండవసారి 50 పరుగుల మార్కును దాటిన ప్రతీక, ఈసారి దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమైంది.

ఈ మ్యాచ్‌లో ప్రతీక, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధాన సెంచరీ తర్వాత అవుట్ అయినా, ప్రతీక తన సెంచరీని పూర్తి చేసుకుని జట్టుకు మంచి స్కోరు అందించడంలో కీలకమైంది. ప్రతీక సెంచరీ చేయడంతో భారత క్రికెట్‌లో ఒక అరుదైన రికార్డు నమోదైంది.మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు సెంచరీలు చేయడం ఇది కేవలం మూడవసారి మాత్రమే. కానీ, భారత్ తరఫున ఒకే మ్యాచ్‌లో ఇద్దరు ఓపెనర్లు సెంచరీలు





సాధించడం ఇదే మొదటిసారి. మంధాన, ప్రతీక ఈ అరుదైన ఘనతను సాధించారు. సెంచరీతో పాటు, ప్రతీక తన వన్డే కెరీర్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు పూర్తి చేసి ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది.

ప్రతీక రావల్ కేవలం 23 ఇన్నింగ్స్‌లలోనే 1000 వన్డే పరుగులు పూర్తి చేసింది. ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ లిండ్సే రీలర్ పేరిట ఉన్న ఈ ప్రపంచ రికార్డును ప్రతీక సమం చేసింది. ఈ యువ బ్యాటర్ రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్‌ను కొనసాగించాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.

## భారత్ ఓటమికి ఫీల్డింగే కారణం..

అడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. కీలక ఆటగాళ్లైన కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్ క్రికెటర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆస్ట్రేలియాకు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్-అవుట్ అవకాశాల వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమైంది. భారత జట్టుకు ఈ పరాజయం, సిరీస్ కోల్పోవడానికి కారణమైన ఆ ఫీల్డింగ్ తప్పిదాలు ఏమిటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

ఆస్ట్రేలియా లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ రెడ్డి వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 పరుగులకే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి అవకాశం ఉండేది.



Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.